GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 312 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 20-2025 | పేజీలు : 3

## తెలంగాణలో భారీగా డీఎస్పీలు బదిలీ

టీ మీడియా, మే 19,హైదరాబాద్:

తెలంగాణ పోలీస్‌శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భారీగా డీఎస్పీలను బదిలీ చేసింది. మొత్తం 77 మందిని బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల డీఎస్పీగా వెంకటస్వామి, బాలానగర్ ఏసీపీగా నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా శ్రీకాంత్, మేడ్చల్ ఏసీపీగా శంకర్ రెడ్డి సహా మొత్తం 77మందిని డీజీపీ బదిలీ చేశారు.




# రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

## ఇందిర సౌర గిరి జల వికాస పథకం ప్రారంభించిన సీఎం

- అచ్చంపేట దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యాఖ్య

**టి మీడియా, మే 19, అచ్చంపేట :**

రాష్ట్ర ప్రభుత్వం మరో పథకానికి శ్రీకారం చుట్టింది. పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి : రైతులకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 5, 7.5 హెచ్‌పీ పంపుసెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామని, కరెంట్ పంపుసెట్లు తీసేసి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.సోలార్ నుంచి ప్రతి రైతుకు నెలకు 3 వేల నుంచి 5 వేల ఆదాయం ఉండాలని, అచ్చంపేట నియోజకవర్గంలో వంద రోజుల్లో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజనులకు ఇచ్చిన భూముల్లో సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించిన సీఎం, ప్రయోగాత్మక ప్రాజెక్టుకు ఐఏఎస్‌ను ప్రత్యేకాధికారిగా నియమించాలని నిర్ణయం తీసుకున్నారు.

**స్వేచ్ఛను దేశానికిచ్చేందే కాంగ్రెస్**

కేంద్రంలో ప్రతిపక్షం ఉన్నా మనల్ని అభినందించాల్సిందే రేవంత్ రెడ్డి అన్నారు. పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని, పాలమూరు వాసులకు పాలన చేతకాదన్నారని, స్వేచ్ఛను దేశానికిచ్చేందే కాంగ్రెస్ అని అన్నారు. అందరికీ భూములిచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది కాంగ్రెస్ నినాదని, ప్రతి ఆదివాసి గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని, పాసు పుస్తకం చూసినప్పుడల్లా కాంగ్రెస్ గుర్తుకొస్తుందని వెల్లడించారు.

"రైతులకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా ఇస్తాం. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తాం. కరెంట్ పంపుసెట్లు తీసేసి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలి. సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. సౌర విద్యుదుత్పత్తితో గిరిజన రైతులు ఆదాయం పొందాలి.( రేవంత్ రెడ్డి, సీఎం)

అడవిలో పుట్టి అడివిలో పెరిగి అడవినే జీవనాధారం చేసుకుని బతుకుతున్న గిరిజనుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికి ఆలోచన చేసి ఆర్.ఓ.ఎఫ్ఆర్ చట్టం ద్వారా భూ పట్టాలు ఇచ్చిన గిరిజన రైతులు పంటలు పండించుకోవడానికి ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. అందులో భాగంగా గిరిజన రైతులకు సౌర శక్తి విద్యుత్ సౌకర్యం అందించడంతో పాటు డ్రిప్ ఇరిగేషన్ ఉద్యాన వన పంటలకు కావలసిన మొక్కలు ఇవ్వడం, ఆ పంటల నుండి ఆదాయం వచ్చేంత వరకు అదనపు ఆదాయం కల్పించడానికి అంతర పంటలకు సౌకర్యం కల్పిస్తూ గిరిజనుల ఉన్నతి కోసం ప్రభుత్వం సహకరిస్తుంది. ఏ రాష్ట్రంలో కూడా సాగునీటి వసతి కల్పించే విధంగా పథకాలను తీసుకురాలేదని, దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ ప్రభుత్వం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టంలో పేర్కొన్న విధంగా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రవేశ పెట్టి దేశానికి రోల్ మోడల్ నిలుస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.



**నీటి వసతిని కల్పించాలని నిర్ణయం**

ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద అర్హులైన గిరిజన రైతులను ఎంపిక చేసి వారికి వందశాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు అందజేసి నీటి వసతిని కల్పిస్తారు. అటవీ హక్కుల చట్టం 2006 కింద 6.69 లక్షల ఎకరాలపై 2,30,735 లక్షల మంది ఎస్టీ రైతులకు పోడు పట్టాలు మంజూరయ్యాయి. అందులో ఇప్పటివరకు, 23,886 ఎస్టీ రైతులకు చెందిన 69,039 ఎకరాల భూమికి వివిధ పథకాల కింద రూ.141.57 కోట్ల వ్యయంతో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించారు. మిగిలిన 2.10 లక్షల మంది రైతుల ఆధీనంలోని 6లక్షల ఎకరాల భూములకు విద్యుత్ సౌకర్యం లేదు. వీటికి పూర్తిస్థాయి రాయితీతో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసి నీటి వసతిని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



## గోల్డెన్ టెంపుల్‌పై అటాక్‌కు పాక్ ప్లాన్

### గీత కూడా పడనివ్వని ఇండియన్ ఆర్మీ

**టి మీడియా, మే 19, ఢిల్లీ బ్యూరో :**



ఇంటెలిజెన్స్ నుంచి అందిన సమాచారం ప్రకారం గోల్డెన్ టెంపుల్ వంటి మతపరమైన ప్రదేశాలతో సహా భారత పౌర, సైనిక స్థావరాలను పాక్ లక్ష్యం చేసుకుంటుందని భారత సైన్యం ఊహించింది. పాక్ సైన్యానికి ఎటువంటి చట్టబద్ధమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో స్వర్ణ దేవాలయానికి అదనపు రక్షణ కల్పించాం. మే8న తెల్లవారుజామున గోల్డెన్ టెంపుల్ లక్ష్యంగా పాక్ డ్రోన్లు, దీర్ఘ శ్రేణి క్షిపణులను ప్రయోగించింది. ముందే సిద్ధమై ఉన్న ఇండియన్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్ పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టింది. స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారు." అని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు.

**పహల్గాం దాడి వల్లే ఆపరేషన్ సిందూర్ :** పహల్గాంలో అమాయక భారత, విదేశీ పర్యటకులే లక్ష్యంగా జరిపిన ఉగ్రదాడి ఫలితంగానే ఇండియా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని కార్తిక్ తెలిపారు. ఇందులో భాగంగా పాక్, పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ మెరుపు

మిగతా 3లో..

## అణు ఇంధన చట్టానికి సవరణలు

- ప్రైవేటుభాగస్వామ్యాన్ని పెంచడానికి పెద్దపీట

**టి మీడియా, మే 19, ఢిల్లీ బ్యూరో :**



అణు విద్యుత్ రంగానికి సంబంధించిన చట్టాల్లో సవరణలు చేయాలని కేంద్ర సర్కారు యోచిస్తోంది. ఈ రంగాన్ని పర్యవేక్షించే ప్రభుత్వ నియంత్రణ సంస్థలోనూ సంస్కరణలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తద్వారా ప్రైవేటు పెట్టుబడులను ఈ విభాగంలోకి అనుమతించాలని కేంద్రం భావిస్తోంది. దీనివల్ల 2047 నాటికి 100 గిగావాట్ల అణు ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యం సాకారం అవుతుందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌లో సవరణలు చేసి అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి పరికరాలను సప్లై చేసే కంపెనీల బాధ్యతను మరింత తగ్గించాలని భావిస్తున్నారు. భారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ పేరు 'ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్'.

మిగతా 3లో..

## మంత్రిని చాకిరేవు పెట్టి ఉతికారేసిన సుప్రీంకోర్టు

**టి మీడియా, మే 19, ఢిల్లీ బ్యూరో :**



మధ్యప్రదేశ్ బిజెపి మంత్రి కున్వర్ విజయ్ షా తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు. ఒక రకంగా చెప్పాలంటే, చాకిరేవుపెట్టి ఉతికారేసింది. కల్నల్ సోఫియా ఖురేషిపై చేసిన వ్యాఖ్యలకు బిజెపి మంత్రి చెప్పిన క్షమాపణను సుప్రీంకోర్టు తిరస్కరించింది. అంతేకాదు, క్షమాపణ చెప్పడాన్ని కూడా సుప్రీంకోర్టు ఇవాళ (సోమవారం) ప్రశ్నించింది. అవి చట్టపరమైన చర్యల నుండి తప్పించుకుని బయటపడటానికి కార్చే 'మొసలి కన్నీళ్లు' కాదా అని అడిగింది.మంత్రి ఇచ్చిన క్షమాపణ కోర్టుకు అవసరం లేదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది."మీరు చేసిన ఈ చెత్త వ్యాఖ్యలు, పూర్తిగా ఆలోచన లేకుండా... మాకు ఈ క్షమాపణ అవసరం లేదు" అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టపరమైన చర్యలను నివారించడానికి ఇది 'మొసలి కన్నీళ్లు' లాగా అనిపిస్తుందని కూడా అభిప్రాయపడింది. అంతటితో ఆగని

మిగతా 3లో..

## భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది

- దేశానికి నిజం తెలియాలి
- ఆపరేషన్ సిందూర్ వ్యవహారంపై రాహుల్ ప్రశ్నల వర్షం

**టి మీడియా, మే 19, ఢిల్లీ బ్యూరో**



'ఆపరేషన్ సిందూర్' వివరాల బహిర్గతంపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. జైశంకర్ ఈ విషయంపై మౌనంగా ఉన్నారని ఆరోపిస్తూ పలు ప్రశ్నలు సంధించారు.విదేశాంగ మంత్రి జైశంకర్ వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదు. అదొక విపత్కర పరిణామం. మరోసారి అడుగుతున్నాను. పాకిస్థాన్ పై దాడుల గురించి ఆ దేశానికి ముందే తెలియడం వల్ల ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం? ఇది తప్పిదం కాదు. నేరం. దేశానికి నిజం తెలియాలి." అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. దీనికి జైశంకర్ గతంలో మాట్లాడిన వీడియోను జోడించారు.

**రాహుల్ వ్యాఖ్యలకు మాణకం ఠాగూర్ మద్దతు**

మరోవైపు, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ మాణకం ఠాగూర్ సమర్థించారు. "2025 మే 17న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక నిర్దిష్టమైన ప్రశ్నను అడిగారు. పాక్ కు భారత్ చేసే దాడుల గురించి ముందుగానే తెలుసు కాబట్టి మనం ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం? ఏ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోనైనా ప్రతిపక్షాలు జాతీయ భద్రత విషయాలను లేవనెత్తినప్పుడు మంత్రులు స్పందించాల్సిన బాధ్యత ఉంటుంది. అయినప్పటికీ విదేశాంగ మంత్రి జైశంకర్ మౌనంగా ఉన్నారు. ఈ నిశ్శబ్దం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. పాక్ కు ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే ఎందుకు సమాచారం ఇచ్చారు? ఈ కార్యాచరణ గోప్యత ఉల్లంఘనకు ఎవరు అధికారం ఇచ్చారు? దీని కారణంగా మన సాయుధ దళాలు ఎలాంటి పరిణామాలను ఎదుర్కొన్నాయి? ఇది దౌత్యపరమైన విషయం కాదు. శత్రువుకు ముందస్తు సమాచారం ఇవ్వడం నేరం. దేశానికి నిజం తెలియాలి" అని మాణికం ఠాకూర్ ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**గతంలోనూ ఆరోపణలు**

పాక్ ఉగ్రవాద వ్యవస్థలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టడానికి ముందే కేంద్ర సర్కారు ఆ దేశానికి చెప్పి తప్పు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం విమర్శించారు. పాక్?పై దాడి గురించి ఆ దేశానికి ముందే సమాచారం ఇవ్వడం నేరమని ఆరోపించారు. దాడుల గురించి పాక్?కు ముందే సమాచారం ఇచ్చినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బహిరంగంగా అంగీకరించారని చెప్పారు. వారికి అలా వెల్లడించడానికి ఎవరు అధికారం ఇచ్చారని, దాని ఫలితంగా ఈ ఆపరేషన్లో భారత వాయుసేన ఎన్ని విమానాలు కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. దీనికి జైశంకర్ వ్యాఖ్యల వీడియోను జోడించారు.

**ఆ వీడియోలో జైశంకర్ ఏమన్నారంటే?**

ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడానికి ముందు పాక్ కు సమాచారం ఇచ్చినట్లు జైశంకర్ చెప్పినట్లు వీడియోలో ఉంది. "ఆపరేషన్ ప్రారంభంలో తాము పాక్ కు ఒక సందేశాన్ని పంపించాం. పాక్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నామని, పాక్ సైనిక స్థావరాలపై కాదని చెప్పాం. ఈ దాడుల్లో జోక్యం చేసుకోకుండా పాక్ ఆర్మీ బయట నిలబడే అవకాశం ఉంది. ఆ మంచి సలహాను పాక్ పట్టించుకోలేదు" అని జైశంకర్ వ్యాఖ్యానించారు.


**ఖండించిన విదేశాంగ శాఖ**

అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలు వాస్తవాలను పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఖండించింది. ఆపరేషన్ సిందూర్ మొదలైన తొలి దశలో చేసిన హెచ్చరికను, ఆపరేషన్‌కు ముందు చేసినట్లు ఆరోపించడం తప్పుడు వ్యాఖ్యగా పేర్కొంది.

## ఆకస్మిక తనిఖీలు : సీఎం చంద్రబాబు

- ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపైసమీక్ష

**టి మీడియా, మే 19,అమరావతి :**



ప్రభుత్వ పథకాలు, పౌరసేవలపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రతి వారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్?ను సమీక్షిస్తున్న సీఎం రేషన్, దీపం-2, ఏపీఎస్?ఆర్టీసీ, పంచాయతీ సేవలపై ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవీఆర్?ఎస్?, క్యూర్? కోడ్ వంటి విధానాల ద్వారా అభిప్రాయాలు తీసుకున్నట్లు సీఎం పేర్కొన్నారు. ఈ అభిప్రాయాలపై సీఎస్?, సీఎంవో, సెక్రటరీలతో సీఎం చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సీఎం తేల్చి చెప్పారు.

**జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు**

సంక్షేమ పథకాల అమలు, పౌరసేవలు అందిస్తున్న తీరుపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు ఉంటాయని స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందన్నారు. దీపం- 2 పథకం ద్వారా లబ్ధిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. దీపం పథకం లబ్ధిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో కానీ ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు.

**ప్రథమ స్థానంలో పశ్చిమ గోదావరి :** రేషన్ సరుకుల నాణ్యతపై అడిగిన అభిప్రాయానికి 76 శాతం మంది బాగుందని సర్వేలో వెల్లడైంది. రేషన్ పంపిణీ, నాణ్యతపై ప్రజల సంతృప్తిలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. గ్యాస్ డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్న అంశంపై వేసిన ప్రశ్నలకు 62 శాతం మంది నుంచి లేదని సమాధానం వచ్చింది. ఈ విషయంలో లబ్ధిదారుల ఖాతాల్లో ముందుగానే డబ్బులు వేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం

మిగతా 3లో..

# ఇరుకిరుకు నిర్మాణాలే...

- భాగ్యనగరంలో అలాంటి భవనాలే ఎక్కువ
- చార్మినార్ చుట్టూ వెయ్యికిపైగానే

**టి మీడియా, మే 19, హైదరాబాద్ బ్యూరో :**

చార్మినార్‌కు అతి సమీపంలోని కృష్ణా ముత్యాల దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. తక్కువ వెడల్పుతో మెట్లు, ఒకే గుమ్మం, చుట్టూ గాలి కూడా దూరలేని విధంగా నిర్మాణాలు, ఏళ్ల నాటి విద్యుత్తు తీగలతో పనిచేస్తున్న వ్యాపార కేంద్రాలు ఎంత వరకు శ్రేయస్కరం అని ప్రజల్లో ఆందోళన మొదలైంది. కింది అంతస్తులో చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలో పై అంతస్తులోకి వ్యాపించి 17మందిని బలి తీసుకున్నాయి. దట్టమైన పొగ ఇంటి నిండ వ్యాపించడంతో ఊపిరి పీల్చుకోలేక మృత్యువాతపడ్డారు. రెండేళ్ల కిందట సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లోనూ అదే జరిగింది. ఈ నేపథ్యంలో చార్మినార్ చుట్టుపక్కల ఉన్న వెయ్యికిపైగా పురాతన కట్టడాల్లో నిర్వహిస్తున్న దుకాణాల భద్రతపై అనుమానాలు తలెత్తుతున్నాయి. అఫ్జల్‌గంజ్, బేగంబజార్ నుంచి మొదలుపెడితే మూసీకి అటువైపున ఉన్న మదీనా మార్కెట్, పత్తర్‌గట్టీ, లాడ్‌బజార్, దాని చుట్టుపక్కలున్న వేర్వేరు మార్కెట్లలో వందేళ్లకు పైబడిన భవనాలు వెయ్యికిపైగా ఒకదానికొకటి ఆనుకొని




చాలా వరకు ఉన్నాయని జీహెచ్ఎంసీ చెబుతోంది. దుకాణాలన్నీ ఒకదానికొకటి ఆనుకొని ఉండటంతో ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు సులువుగా వ్యాపిస్తాయి.

### చర్యలు తీసుకుంటేనే ..

ప్రమాదం జరిగిన భవన విస్తీర్ణం 77 గజాలు. రెండు ముత్యాల దుకాణాలు, పై అంతస్తుల్లో ఇళ్లున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు లోపలున్న బాధితులు మెట్ల మార్గం నుంచి బయటకు రాలేకపోయారు అంటే నిర్మాణాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్?లో 19లక్షల నిర్మాణాలు ఆస్తిపన్ను పరిధిలో ఉండగా, ఇళ్లతోపాటు వ్యాపార కేంద్రాలు కలిసి ఉన్నవి 70వేలు. వాటన్నింటినీ తనిఖీ చేసి, అగ్ని ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను అరికట్టవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

### తప్పించుకునే వీలు లేకుండా

గుల్జార్‌హౌజ్ వద్ద దొంగతనాలకు అవకాశం లేకుండా బిల్డింగులను నిర్మించడమే ప్రమాద తీవ్రతకు కారణమైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గాలి దూరకుండా, కిటికీలు, షట్టర్లు నిర్మించడంతో ప్రమాదంలో తప్పించుకునే వీలు లేకుండా చేసింది. గుల్జార్‌హౌజ్‌లో ముత్యాల వ్యాపారం జరిగే ప్రతి భవనమూ ఇదే తరహాలో నిర్మించారు. ప్రమాదం జరిగిన సమయంలో సహాయక చర్యలు చేపట్టడానికి తొలుత వెనకాడాల్సి వచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్‌లో జ్యోతి మల్హోత్రా జాడలు

- ఎవరిని కలిశారని నిఘా వర్గాల ఆరా

**టి మీడియా, మే 19, హైదరాబాద్ బ్యూరో:**



పాకిస్థాన్‌కు గూఢచార్యం చేస్తూ భారత సున్నిత సమాచారాన్ని పాక్?కు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా జాడలు హైదరాబాద్? నగరంలోనూ వెలుగుచూశాయి. 2023 సెప్టెంబరులో హైదరాబాద్?-బెంగళూరు వందేభారత్? రైలును ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఆ సమయంలో ఆమె హైదరాబాద్?లో హడావుడి చేశారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అప్పటి గవర్నర్ తమిళిసైతో పాటు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్న కార్యక్రమంలో యూట్యూబర్‌గా వీడియోలు చేస్తూ హల్‌చల్ చేశారు. ఈనెల 17న హరియాణాలోని హిస్సార్?లో గూఢచర్యం కేసులో జ్యోతి మల్హోత్రా అరెస్ట్ కావడంతో అప్పటి ఆమె వీడియోలు, చిత్రాలు తాజాగా సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే, హైదరాబాద్ వచ్చిన సమయంలో ఆమె ఎవరినైనా కలిశారా? కలిస్తే అక్కడ ఏమైనా వీడియోలు తీశారా? అన్న కోణాల్లో నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. జ్యోతిని అరెస్ట్ చేసిన హరియాణా పోలీసులు కోర్టు అనుమతితో 5 రోజుల కస్టడీకి తీసుకొని విచారిస్తున్నరు. విచారణలో కీలక విషయాలు రాబడుతున్నారు. ఆమెను పాకిస్థాన్ ఐఎస్?ఐ ఏజెంట్లు తమ అస్త్రంగా మలుచుకున్నట్లు గుర్తించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆమె పాక్ రాయబార కార్యాలయంలో పనిచేసే అధికారితో సంప్రదింపులు జరిపినట్లు నిర్ధారించారు. ఈ మేరకు హిసార్ ఎస్పీ శశాంక్ కుమార్ సావన్ పలు విషయాలు తెలిపారు. అయితే ఏదైనా నిఘా సమాచారం ఆమె ఐఎస్?ఐతో పంచుకుందని ప్రస్తుత దశలో చెప్పలేమని ఎస్పీ తెలిపారు. కానీ, పాక్ నిఘా వర్గాలతో ఆమె నేరుగా సంప్రదింపులు జరిపారని చెప్పారు. వాళ్లు ఆమెను ఓ అస్త్రంగా చేసుకున్నారని తెలిపారు. జ్యోతి ఇతర యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లతో కూడా టచ్‌లో ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. వాళ్లు కూడా పీఐవోలతో సంప్రదింపులు జరుపుతున్నారని గుర్తించినట్లు ప్రకటించారు.

## నటి శిల్పా శిరోద్కర్‌కు కరోనా వైరస్

**టీ మీడియా, మే 19,హైదరాబాద్:**



సూపర్‌స్టార్ మహేశ్ బాబు కుటుంబంలో కరోనా వైరస్ కలకలం రేపింది. ఆయన సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి, ఒకప్పటి ప్రముఖ బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్‌కు కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిసింది..ఈ విషయాన్ని శిల్పా స్వయంగా తనసోషల్మీడియా ఖాతాద్వారా వెల్లడించారు. ప్రస్తుతందుబాయ్‌లో నివసిస్తున్న ఆమె, తనకు వైరస్సోకినట్లు అభిమానులకు తెలియజేస్తూ, అందరూసురక్షితంగా ఉండాలని, తప్పనిసరిగామాస్క్‌లు ధరించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి పంజా విసురుతోంది. ముఖ్యంగా సింగపూర్, హాంకాంగ్, చైనా, థాయిలాండ్ వంటి ఆసియా దేశాల్లో కోవిడ్ కేసులు గణనీయంగా పెరుగుతు న్నట్లు వార్తలు వస్తున్నాయి. సింగపూర్‌లో రోజువారీ కేసుల సంఖ్య రెండు వేలు దాటుతుండగా హాంకాంగ్‌లో ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నా యని,సమాచారం. చైనాలోని కొన్ని నగరాల్లో మళ్లీ లాక్‌డౌన్ దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో దుబాయ్‌లో ఉంటున్న శిల్పా శిరోద్కర్‌కు కోవిడ్ సోకడం సినీ వర్గాల్లో కొంత ఆందోళన కలిగి స్తోంది.



## బ్రహ్మోత్సవల్లో కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మే 19, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని వెన్నెల గడ్డ లో శ్రీ శ్రీ శ్రీ మధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ బి. కృష్ణమ చారీ, అధ్యక్షులు కె.శేఖర్,జనరల్ సెక్రటరీ కే. సంతోష్ చారీ, జయగోపాల్ చారీ, జె. శ్రీనివాస్ చారీ,బి. శ్రీనివాస్ చారీ, బి. బాల్ చారీ, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ నాయకులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రాజు చారి, తదితరులు పాల్గొన్నారు.




## హన్మంత్ రెడ్డిని కలిసిన మైనారిటీ నాయకులు

**టీ మీడియా, మే 19, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ రుడా మేస్త్రి నగర్ నిరుపేద మైనారిటీ నాయకులు కైసర్ నగర్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించి అతి త్వరలో అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు డా అవిజే జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎండి అజమ్, రహీమ్, ఖలీమ్, మైనారిటీ నాయకులు సుల్తాన్ మీర్జా, కయ్యూమ్, రాకేష్, ఆఫీజ్, ముస్తఫా, షాహిన్ బేగమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా, మే 19, భువనగిరి:**



భువనగిరి పట్టణంలోని మీనా నగర్ లో 3-4-164 ఇంటి ముందు ఉన్న 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అదే వార్డుకు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కబ్జా విషయంపై మున్సిపల్ కమిషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన వాళ్లు వారిపై చర్యలు తీసుకోకుండా, మమ్మల్ని వారితో రాజీ కుదుర్చుకోమని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై మార్చి 10, 20 25 రోజున భువనగిరి మున్సిపల్ కమిషనర్ కు, మే ఒకటవ తేదీన జిల్లా కలెక్టర్కు ఇన్వార్డులో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెంటనే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొని కబ్జాను నిరోధించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని మీనా నగర్ లో 3-4-164 ఇంటి ముందు ఉన్న 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అదే వార్డుకు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కబ్జా విషయంపై మున్సిపల్ కమిషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన వాళ్లు వారిపై చర్యలు తీసుకోకుండా, మమ్మల్ని వారితో రాజీ కుదుర్చుకోమని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై మార్చి 10, 2025 రోజున భువనగిరి మున్సిపల్ కమిషనర్ కు, మే ఒకటవ తేదీన జిల్లా కలెక్టర్కు ఇన్వార్డులో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెంటనే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొని కబ్జాను నిరోధించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

### ప్రజావాణిలో 68 ఫిర్యాదులు..

ప్రజావాణిలో 68 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు.

# పట్టుబడుతున్నారు-మళ్లీ దందాలు

## సైబర్ నేరాలు, మత్తుమందుల కేసుల్లో విచిత్ర పరిస్థితి

**టీ మీడియా, మే 19,హైదరాబాద్:**



పోలీసులకు పట్టుబడుతున్నారు. ఎలాగోలా బెయిల్‌తో పారిపోతున్నారు. కొద్ది కాలానికి అజ్ఞాతంలోకి వెళ్లిమళ్లీ దందాషురు చేస్తున్నారు. ఇదీ అంత రాష్ట్ర నేరగాళ్లవనితీరు. కానీఇవన్నీపోలీసులకు ఎన్నోసవాళ్లుగా మారుతున్నాయి. 2024లో తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాలకు సంబంధించి 1,942 కేసులు నమోదయ్యాయి. ఇందులో 4,682 మందిని పోలీసులు అరెస్టు చేశారు. సైబర్‌నేరాలలో 24,643 కేసులు నమోదుకాగా వీటిలో 19,653 నేరాల్లో 1,057 మందికి ప్రమేయం ఉన్నట్లు సైబర్ వింగ్ పోలీసులు గుర్తించారు. అందులో 186 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ రెండు రకాల కేసుల్లోనూ అసలు సూత్రధారులు మాత్రం ఇతర రాష్ట్రాల్లో ఉంటారు. దీంతో వారిని పట్టుకోవడం పోలీసులకు కష్టంగా మారింది.

**అరెస్టు చేయడం ఇంకో సమస్య**

ఇక ఆన్‌లైన్ ద్వారా జరిగే సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో క్రిమినల్స్?ను గుర్తించడమే పోలీసులకు కష్టతరమవుతోంది. ఒకవేళ గుర్తించినా అరెస్టు చేయడం మాత్రం ఇంకో సమస్యగా మారుతుంది. మత్తుమందుల కేసుల్లో గోవా, బెంగళూరు, దిల్లీ, ముంబయి వంటి ప్రాంతాల్లో నైజీరియా దేశస్థులు మకాం వేస్తున్నారు. అక్కడున్న స్థానికుల సాయంతో తెలంగాణలోకి గుట్టుచప్పుడు కాకుండా మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్నారు.

**ఎవరు పంపారో కూడా తెలియదు**

మత్తుమందులు రాష్ట్రంలోకి వచ్చినప్పుడు నిఘావేసిన పోలీసులు వారిని పట్టుకుంటున్నారు. చాలా సందర్భాల్లో ఇక్కడ పట్టుబడుతున్నవారికి మత్తుమందులు ఎవరు పంపారో కూడా తెలియడం లేదు. ఒకవేళ తెలిసినా ఆయా రాష్ట్రాలకు వెళ్లి నిందితులను పట్టుకోవడం పెద్ద సవాల్‌గా మారింది. సైబర్ నేరాలదీ సైతం అచ్చం ఇదేతీరు. నేరస్థులు ఝార?ండ్, దిల్లీ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ఉండి ఆన్‌లైన్ ద్వారా మోసం చేసి దోచుకుంటున్నారు.

**పీటీ వారెంటుతో**

బాధితులు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చేవరకు కూడా జరిగిన మోసం తెలియడం లేదు. అందుకే గత ఏడాది 186 మంది నిందితులు మాత్రమే అరెస్టయ్యారు. గత ఏడాది సైబర్ సెక్యూరిటీ బ్యూరో అంతరాష్ట్ర దాడుల్లో ఒకేసారి 27 మందిని అరెస్టు చేసింది. ఇక ఇతర రాష్ట్రాల్లో నేరాలు చేసి పట్టుబడిన వారు తెలంగాణలో కూడా పట్టుబడితే అలాంటివారిని పోలీసులు పీటీ వారెంటుతో ఇక్కడకు తీసుకొస్తున్నారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలిస్తున్నారు. ఒకసారి వీరికి బెయిల్ వచ్చిందంటే మాత్రం అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్నారు. ఈ క్రమంలో నిందితులు బెయిల్ పొందేలోపే అభియోగపత్రాలు దాఖలుచేసి న్యాయవిచారణ మొదలు పెట్టించడం ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ, బెయిల్‌పై వెళుతున్న నిందితుల మీద నిఘా ఉంచడం, ఈ రెండింటికీ ఉన్న సాధ్యాసాధ్యాలను ఉన్నతాధికారులను పరిశీలిస్తున్నారు.

## రజక సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా రాజేందర్

**టీ మీడియా,మే 19, పెద్దపల్లి :**



చాకలి ఐలమ్మ పోరాట యోధురాలి ఆశయ సాధనే లక్ష్యంగా,మన రజక సంఘం అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతారని ఆశిస్తూ,మన రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన అలువాల రాజేందర్ ని సోమవారం నియమించడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమలోకి వస్తుందని మన రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలువాల రాజేందర్ మాట్లాడుతూ.. నా నియమాకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు కొల్లూరిమల్లేష్, రాష్ట్ర ఉప అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి,జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్,మైలారం నాగరాజ్, నవీన్,కుమార స్వామి, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



## 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టీ మీడియా,మే 19,గోదావరిఖని :**

వాణి విద్యా నిలయం హై స్కూల్ లో,విద్యనభ్యసించిన 2003-2004 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం అభిషేక్ యాదవ్,రాజేష్,చైతన్య ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు లావణ్య, గౌతమి, స్రవంతి, రాజశేఖర్ సంతోష్, సతీష్ నాటి స్మృతులను నెమరు వేసుకొని ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా స్కూల్ స్థాపకులు ప్రసాద్ రావు,హైస్కూల్ కరస్పాండెంట్ చందు యాదవ్,పలువురు ఉపాధ్యాయులు లను విద్యార్థులు శాలువాలు, జ్ఞాపకాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రసంగిస్తూ వాణి విద్యా నిలయం హై స్కూల్ లోని నాటి అధ్యాపకులు తమకు బోధించిన విద్య విలువలతో కూడుకున్నదని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తమకు నేర్పిన క్రమశిక్షణ, సూచనలు,సలహాలతో నేడు మా భవిష్యత్తును తీర్చిదిద్దుకున్నామన్నారు.




## హెచ్‌కేఆర్ టోల్ గేట్ నిర్వాహకులపై తీవ్ర విమర్శలు

**టీ మీడియా,మే 19,గోదావరిఖని :**

రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ హెచ్‌కేఆర్ టోల్ గేట్ నిర్వహణపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సంస్థ ప్రజల ప్రయోజనాలపై చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. గత 12 సంవత్సరాలుగా టోల్ వసూళ్ల ద్వారా లాభాలు పొందుతున్న సంస్థ,ప్రజల భద్రతకు అవసరమైన సర్వీస్ రోడ్లు,ఇతర సౌకర్యాల ఏర్పాటులో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. సేవా రహదారుల లేమి టోల్ వసూళ్లు సజావుగా జరుగుతున్నా,సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తిగా పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఉద్యోగుల వేతనాలపై నిర్లక్ష్యం 12 సంవత్సరాలుగా ఉద్యోగులకు ఒకే జీతం చెల్లించడం,కనీస వేతనాలు పెంచకపోవడం అన్యాయమని విమర్శించారు. లారీ డ్రైవర్లకు మినహాయింపు, గోదావరిఖని నుండి లోడ్ తీసుకెళ్లి తిరిగివస్తున్న లారీలకు టోల్ మాఫీ కల్పించాలనీ,ఇది వారి భద్రత కోసం అవసరమని అభిప్రాయపడ్డారు. సానిటేషన్,ప్రజా సౌకర్యాల కొరత స్థానిక ప్రజలకు కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే దృష్టితో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానికులకు అన్యాయం సంస్థ స్థానికులను నిర్దిష్ట కారణం లేకుండా ఉద్యోగాల నుండి తొలగిస్తూ,బయట ప్రాంతాలవారిని నియమించడం పూర్తిగా అన్యాయమని గట్టిగా తెలిపారు. సర్వీస్ రోడ్ల నిర్వహణ లోపాలు ప్రస్తుతం ఉన్న రహదారుల పరిస్థితి దయనీయంగా ఉందనీ,మెయింటెనెన్స్ లోపాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. తెగనివ్వదాం ప్రజల కోసం పోరాటం కొనసాగుతుంది. ప్రజల ప్రాణ భద్రతే నాకు ప్రథమ ప్రాధాన్యత ఈ విషయంలో తగిన చర్యలు తీసుకునే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదు,అని ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన విప్ అడ్లూరి లక్ష్మణ్

**టీ మీడియా మే 19:ఎండపల్లి:**



సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎండపల్లి మండల కేంద్రంలోని ఎం ఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ ఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అర్హులైన లబ్దిదారులకు 27,87,500 రూపాయల విలువ గల 96 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల కోసం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ గుండాటి గోపిక, ఎం ఆర్ ఓ అనిల్ కుమార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ దొంత రాజేశ్వరి,శైలందర్ రెడ్డి, సందీప్ రెడ్డి,గాజుల శ్రీనివాస్,గాజుల విజయ్, తహసీల్దార్ సిబ్బంది పోలీస్ అదుకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ మేఘారెడ్డి

- నిరంజన్ రెడ్డి గరీబోల్ల పెన్నిధి
- కె. కృష్ణా నాయక్ మాజీ ఎం.పి.పి

**టీ మీడియా, మే 19, వనపర్తి బ్యూరో :**



మేఘారెడ్డి నీ ఒళ్ళంతా విషమే. మేఘారెడ్డి నమ్మకద్రోహానికిబ్రాండ్ అంబాసిడర్. భూములన్నీ కబ్జా అన్నావు కొండను తవ్వి ఎలుకను పట్టావు. నిరంజన్ రెడ్డి ఒక్క గుంట కబ్జా చేసినా రాజీనామాకు సిద్ధం. నీవు సిద్ధమా. ఫిర్యాదు నీవే చేస్తావు తీర్పు నీవే ఇస్తావా మేఘారెడ్డి. అభివృద్ధి చేతకాక బురద చల్లుతున్నావు. ఆకాశం బద్దలైనట్లు బిల్డప్. నిరాధార ఆరోపణలపై న్యాయ స్థానాలలో తేల్చుకుంటాం అనికె. కృష్ణా నాయక్ మాజీ ఎం.పి.పి అన్నారు. మేఘారెడ్డి అవగాహన రాహిత్యం, అసహనంతో నిరంజన్ రెడ్డి మీద నిందారోపణలు చేస్తున్నారని మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్ నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశములో మాజీ మున్సిపల్ చైర్మన్ కర్రెస్వామి,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తో కలసి దుయ్యబట్టారు. అని నిరంజన్ రెడ్డి కాళ్ళు మొక్కి తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ అర్హత సంపాదించి కోట్లు సంపాదించుకొని అన్నం పెట్టిన ఇంటికి సున్నం పెట్టిన చరిత్ర నీది. ఎన్నికల ముందు నిరంజన్ రెడ్డి మీద లేనిపోని ఆరోపణలు చేసి బి.జె.పి ఎం.పి రఘునందన్ రావు, తొలివెలుగు రఘుతో కుమ్మకై 100 ఎకరాలు కబ్జా చేశాడు నిరూపిస్తానని చెప్పిన నీవు ఆమాటకు కట్టుబడి ఉండకుండా తగుదునమ్మా అంటూ 2.19 గుంటలు కబ్జా అయిందని అనడానికి సిగ్గు ఉండాలి అని అన్నారు. చుండూరు శివారులో నిరంజన్ రెడ్డి పేరిట కేవలం 16 ఎకరాలు మాత్రమే ఉంది మిగతా 74 ఎకరాలు బంధువుల పేరిట ఉంది. మొత్తానికి మొత్తం కబ్జా అని వ్యక్తిగత కక్ష్యతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులపై ఒత్తిడి తెచ్చి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ కు ఫిర్యాదు చేసినావు. అధికారులు తేల్చింది వాళ్ళ కూతురు ప్రత్యూష 32 గుంటలు బంధువు శేషిదర్ రెడ్డి,పావని భూమిలో చెరో 32 గుంటలు ప్రభుత్వ భూమి మొత్తం 2.19గుంటలు ఉందని తేల్చారుబుద్ధారం రైట్ కెనాల్ పనులలో నీవు చేసిన అవినీతి నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. గత ప్రభుత్వంలో పది రూపాయల పని చేసి 100 రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన నీ అవినీతి గురించి న్యాయ విచారణ చేయాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారుసమావేశములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,మార్క ఫేడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,సునీల్ వాల్మీకి,మంద.రాము,అలీం,శంకర్,శ్రీను, పట్టణ యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్నా ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మే 19, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ ఎండి నిరంజన్ (బాబా) తమ్ముడు మహమ్మద్ మహబూబ్ పాష వివాహం షాద్ నగర్ పట్టణంలోని ముంతాజ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఇట్టి వివాహ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని మహబూబ్ పాషకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్లా, ధ్యారపోగు విజయ్ బాబు, నందిమల్ల రాము తదితరులు ఉన్నారు.

# పీరియాడికల్స్ (వార్తాపత్రికల' రిజిస్ట్రేషన్)

## నమోదుకు మార్గదర్శకాలు

1867 ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టంలోని సెక్షన్ 1 కింద నిర్వచించిన విధంగా పి ఆర్ జిఐ వార్తాపత్రికలు /పత్రికలను మాత్రమే నమోదు చేస్తుంది. కొంతమంది నిబంధనలకు విరుద్ధమైన శీర్షికలు పెట్టి అనుమతుల్లేని పిడిఎఫ్ పత్రికలునడుపుతున్నరు. మరికొంతమంది డిజిటల్ మీడియా గా చెప్పుకుంటున్నారు.పత్రిక టైటిల్స్ విషయం లో పరిమితులు ఉన్నాయి .డిజిటల్ మీడియా కి ప్రత్యేక విభాగం, నిబంధనాలు ఉన్నాయి. ప్రింట్/ డిజిటల్ రెండింటికి రిజిస్ట్రేషన్ అనేధి తప్పనిసరి. ఈ క్రింది వర్గాల వార్తా సంస్థలుఫీచర్ ఏజెన్సీలు,వార్తల వెబ్‌సైట్‌లు,వార్తా ఛానెల్‌లు,దరఖాస్తుదారుల నుండి టైటిల్ వెరిఫికేషన్ కోసం దరఖాస్తులు స్వీకరించబడవు.ప్రచురణల ఎలక్ట్రానిక్ వెర్షన్లు, డాట్ కామ్, డాట్ ఇన్, ఇ- , బ్లాగ్, పోర్టల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఆర్కుట్, లింక్డ్ఇన్, యూట్యూబ్, యాహూ, గూగుల్, వికీపీడియా, వికీలీక్స్ మొదలైన పదాలను ఉపయోగించి శీర్షిక ఎంపికలతో సహా.

### వార్తాపత్రికల కోసం ఈ క్రింది శీర్షికలు పరిగణించబడవు

ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు అంటే ఐక్యరాజ్యసమితి, %ఔెఉ% , ఐ ఎల్ ఓ మొదలైన వాటి పేర్లను కలిగి ఉన్న శీర్షికలు వాటితో తప్పుదారి పట్టించే సంబంధాన్ని సూచిస్తాయి.కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు లేదా దాని సంస్థలు లేదా స్థానిక సంస్థల ప్రజా సంక్షేమ పథకాలతో అనుబంధాన్ని ఆపాదించే శీర్షికలు.ప్రకటన/ప్రకటన, క్లాసిఫైడ్స్, టెండర్, రియల్ ఎస్టేట్, ప్రెస్, క్యాలెండర్, పంచాంగ్, మ్యాట్రిమోనియల్, పసుపు పేజీలు/పేజీ (సాధారణంగా తెలుపు, గులాబీ మొదలైన వాటితో ముందు చేర్చబడింది), గైడ్, డైరీ, సారాంశం, ఫ్యాక్ట్ షీట్, బులెటిన్, కరపత్రం, బ్రోచర్, డైరెక్టరీ వంటి పదాలను ఉపయోగించే శీర్షికలు, వార్తలు/వీక్షణలు/వ్యాసాలు మొదలైనవి లేని ప్రచురణలు.సంక్షిప్తాలు లేదా సంక్షిప్త పదాలను కలిగి ఉన్న శీర్షికలు ఉదా: బి2బి , ఎ2జెడ్ మొదలైనవి.పిక్టోగ్రాఫ్‌లు, వీడియోగ్రామ్‌లు, హాల్‌మార్క్‌లు, లోగోలు, మోనోగ్రామ్‌లు, సంక్షిప్తాలు, ఫోనోగ్రామ్‌లు, ఎమోజీలు మొదలైన ఏవైనా సంకేతాలు మరియు చిహ్నాలను కలిగి ఉన్న శీర్షికలు శీర్షికలో ఉపయోగించడానికి ధృవీకరించబడవు.ఆల్ఫా-న్యూమరిక్ కాని అక్షరాలను కలిగి ఉన్న శీర్షికలు అంటే చిత్రాలు లేదా చిహ్నాలు.టైటిల్స్‌లో దరఖాస్తుదారు పేరు అనుమతించబడదు. అలాగే టైటిల్‌లో సాధారణం కాని పేర్లు ఉండటం మంచిది కాదు.ప్రాథమికంగా అసంబద్ధంగా మరియు అర్థరహితంగా ఉన్న శీర్షికలు ధృవీకరించబడవు. ం, లి మొదలైన ఏ రకమైన గణిత చిహ్నాలను శీర్షికలో ఉపయోగించకూడదు. ఇప్పటికే ఉన్న లేదా కొత్త శీర్షికకు అర్థరహితంగా సంఖ్యలను జోడించిన శీర్షిక ఎంపికలు ధృవీకరించబడవు. 'సప్తాహిక్ వీక్లీ', 'సంధ్యా సాయంత్రం', 'డైలీ దైనిక్ న్యూస్' వంటి పదాల అర్థరహిత కలయిక అయిన శీర్షికలు ధృవీకరణ కోసం అంగీకరించబడవు.ప్రతికూల మతపరమైన అర్థాలు కలిగిన



శీర్షికలు.అశ్లీలంగా మరియు ప్రజల మనోభావాలకు భంగం కలిగించే శీర్షికలను ధృవీకరించకూడదు.ప్రతికూల అర్థాలు కలిగిన లేదా నేరం మరియు అవినీతి వంటి పదాలతో దుర్వినియోగం చేయబడే శీర్షికలను ధృవీకరించకూడదు.ఎంప్లాయ్‌మెంట్/ రోజ్‌గర్/ కెరీర్/ జాబ్/ నౌక్రి వంటి పదాలను ఉపయోగించే టైటిల్స్ కోసం సంస్థలు/ సొసైటీలు/ కంపెనీలు/ ట్రస్ట్‌లు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. అలాంటి టైటిల్స్ వ్యక్తిగత దరఖాస్తుదారులకు ధృవీకరించబడవు.చిహ్నం మరియు పేరు (అనుచిత వినియోగం నివారణ) చట్టం, 1950"ని ఉల్లంఘించే శీర్షికలు.ఏదైనా జాతీయ చిహ్నం, జాతీయ నినాదం లాంటివి లేదా కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వాలు/స్థానిక సంస్థలతో తప్పుదారి పట్టించే అనుబంధం ఉందనే అభిప్రాయాన్ని కలిగించే శీర్షికలు.దేశంలోని నియంత్రణ/అమలు సంస్థల పేరును ఉపయోగించే బిరుదులు అంటే 'పోలీస్', 'బ్యూరో', 'దర్యాప్తు విభాగం', విజిలెన్స్, సిఐడి, సీబీఐ రక్షణ సంస్థ మొదలైనవి. సంబంధిత శాఖకు తప్ప.దేశ ప్రస్తుత / మాజీ రాష్ట్రపతి , ప్రధానమంత్రి, ప్రచురణ నమోదు చేయబడుతున్న రాష్ట్ర ప్రస్తుత గవర్నర్ మరియు ముఖ్యమంత్రి, ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి, కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ మరియు ప్రధాన ఎన్నికల కమిషనర్ పేర్లలోని బిరుదులు.జాతీయ నాయకుల పేర్లలో లేదా ప్రముఖ జాతీయ నాయకులు, ప్రభుత్వాధినేతలు మరియు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల కార్యకర్తల పేర్లను పోలి ఉండే బిరుదులను ధృవీకరించరు. అయితే, సంబంధిత సంస్థ దరఖాస్తు చేసుకుంటే గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల పేర్లు పరిగణించబడతాయి.ఇప్పటికే ఉన్న రిజిస్టర్డ్ వార్తాపత్రికల శీర్షికల కలయిక అయిన శీర్షికలు, రెండు లేదా అంతకంటే ఎక్కువ ఇప్పటికే ఉన్న శీర్షికలను లేదా కొత్త శీర్షికను గణనీయంగా భిన్నంగా చేయని ఏదైనా ప్రస్తుత శీర్షికలోని భాగాన్ని కలిపిన శీర్షికలు ధృవీకరించబడవు. అర్థంలో గణనీయమైన తేడాను కలిగిస్తే తప్ప, ఇప్పటికే ఉన్న శీర్షికలోని రెండు పదాల మధ్య పదాన్ని చొప్పించడం సారూప్యంగా పరిగణించబడుతుంది.భాష, ప్రచురణ స్థలం మరియు ఆవర్తన కాలంతో సంబంధం లేకుండా, ఒకే క్రమంలో లేదా విభిన్న క్రమంలో ఉన్న శీర్షికలోని అదే పదాలను కలిగి ఉన్న శీర్షికలు.నగరం, రాష్ట్రం, కాలాలు, భాష, ప్రిపోజిషన్లు/విశేషణాలు, వ్యాసాలు మొదలైన వాటికి సంబంధించిన పదాలను ఇప్పటికే ఉన్న శీర్షికకు ప్రత్యయం చేయడం లేదా పూర్వప్రత్యయం చేయడం ద్వారా ఏర్పడిన శీర్షికలు ధృవీకరించబడవు. ఉదాహరణలు ది, టైమ్స్, డైలీ, దైనిక్, వీక్లీ, వి/వార్తా, ఆజ్, టుడే, ఎక్స్‌ప్రెస్, న్యూస్, ఖబర్, సమాచార్, బులెటిన్, డైరీ, ఇండియా, నేషనల్, రాష్ట్రీయ మొదలైనవి.ఇప్పటికే ఉన్న శీర్షికకు ప్రతిపాదిత ప్రచురణ యొక్క ఆవర్తనాన్ని లేదా భాషను పూర్వప్రత్యయం లేదా ప్రత్యయం చేయడం ద్వారా ఏర్పడిన శీర్షికలు ధృవీకరించబడవు.పోటీ పరీక్షలు లేదా స్టడీ మెటీరియల్/కోచింగ్ మెటీరియల్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకున్న కంటెంట్‌తో కూడిన ప్రచురణల శీర్షికలు ధృవీకరించబడవు.ప్రతిపాదిత శీర్షిక యొక్క స్పెల్లింగ్ భిన్నంగా ఉన్నప్పటికీ, ఫొనెటిక్ సారూప్యత కారణంగా ఇప్పటికే ఉన్న శీర్షికను పోలి ఉండే శీర్షికలను ధృవీకరించరు.సర్కార్, ప్రభుత్వం, పార్లమెంట్, ప్రొసీడింగ్స్, రెబెల్, మరియు రెబెలియన్ వంటి పదాలతో కూడిన శీర్షిక ఎంపికలు సంబంధిత సంస్థ ద్వారా వర్తించకపోతే ధృవీకరించబడవు.సరైన నామవాచకం (ఒక నిర్దిష్ట వ్యక్తి పేరు/దరఖాస్తుదారుడి పేరు) దానిలో భాగంగా ఉన్న శీర్షిక ఎంపికలు అనుమతించబడవు.మంథన్, దర్పణ్, క్రోనాలజీ, ఇన్‌స్పైర్, సక్సెస్, ఖులాసా, రహస్య, కథ, హెరాల్డ్, బట్వాహి, నుక్కడ్, క్రాస్‌రోడ్స్ మొదలైన రూట్/జెనరిక్/సింగిల్ పదాలు శీర్షికగా ధృవీకరించబడవు.

**శనగపాటి మురళి కృష్ణ**
**ఇండి పెండెంట్ జర్నలిస్ట్**
**టీ మీడియా,కుటుంబం**

---



## దంచికొడుతున్న వర్షాలు

- **గోడకూలి మహిళ మృతి**

**టి మీడియా, మే 19,బెంగళూరు :**
గత మూడు రోజులు వర్షాలు దంచికొడుతన్నాయి. సోమవారం కురిసిన భారీ వర్షం కారణంగా నగరంలో గోడ కూలి 35 ఏళ్ల మహిళ మృతి చెందింది. అలాగే ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలువురి ఇళ్లు, కార్యాలయాల్లోకి వరదనీరు చేరింది. పలు చోట్ల రోడ్లన్నీ జలమయం అవ్వడంతో జనజీవనం స్తంభించిపోయింది. ఒక పక్క డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. శనివారం జరగాల్సిన ఐపీఎల్? మ్యాచ్? కూడా రద్దై పోయింది.శాంతినగర్?లోని సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) కార్యాలయం వర్షపు నీటిలో మునిగిపోయింది. పలు కీలక పత్రాలు నీటిలో తడిసిముద్దాయ్యాయి. భద్రతా కారణాల దృష్ట్యా సీసీబీని చామరాజ్?పేట్? నుంచి శాంతినగర్?కు మార్చారు. కార్యాలయంలోని గ్రౌండ్?ఫ్లోర్?లో మోకాల మంటు నీరు చేరింది.బెంగళూరులో ఇప్పటివరకు అత్యంత వర్షపాతం నమోదైన ప్రాంతాల్లో హొరామావులోని సాయి లేఅవుట్? ఒకటి. శనివారం కురిసిన వర్షానికి లేఅవుట్?లో 4 నుంచి 5 అడుగుల నీటిలో మునిగిపోయింది, దీని వల్ల వీధుల్లో మోకాళ్ల లోతు నీరు చేరిందని అధికారులు తెలిపారు. హొరామావు, కావేరీనగర్, సంపంగి రాంనగర్ సహా అనేక లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. నీటిని తొలగించడంలో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మూసుకుపోయిన డ్రైనేజీలను బాగుచేయాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు వాటిని శుభ్రం చేయలేదని నగరవాసులు పేర్కొన్నారు.బెంగళూరులో గత 24 గంటల్లో నగరంలో దాదాపు 104 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండీ గణాంకాలు చెబుతున్నాయి. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపవడం వల్లే తీవ్ర నష్టం జరిగినట్లు ప్రతిపక్ష బీజేపీ ఆరోపించింది. బీజేపీ చేసిన విమర్శలపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. వర్షాల సమయంలో బెంగళూరులో ఈ ఇబ్బందులు కొత్తేమీ కాదని చెప్పారు. తమ ప్రభుత్వం దీర్ఘకాలిక పరిష్కారానికి కృషి చేస్తోందని చెప్పారు. బీజేపీ అధికార ప్రతినిధి అశ్వత్ నారాయణ్ గౌడ మాట్లాడుతూ, వారం క్రితం భారీ వర్షపాతం ఉంటుందని ఐఎండీ హెచ్చరించినా, ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు. వర్ష బీభత్సానికి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బాధ్యత తీసుకోవాలని విమర్శించారు.

## సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే


**టీ మీడియా, మే 19, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్ కు రూ.44,000/-, యండి. ముజీబ్ కు రూ.38,500/-, రైక శేఖర్ గౌడ్ కు రూ.60,000/-ల చెక్కులు అందజేశారు.అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పద్యకవికి ఘన సన్మానం

**టీ మీడియా, మే 19, వనపర్తి బ్యూరో :**



గత ఐదు దశాబ్దాలుగా తెలుగు సాహిత్యానికి తన వంతుగా సేవలందిస్తున్న సీనియర్ పద్యకవికి సందాపురం బిచ్చయ్య ను సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.వృత్తి రీత్యా హిందీ భాషోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేసిన సందాపురం బిచ్చయ్య ప్రవృత్తిగా తెలుగు సాహిత్య పద్యకవిగా యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాహితీ కళా వేదిక ప్రతినిధులు సోమవారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ హిందీ భాషా బోధనలో విద్యార్థులకు చక్కటి పాఠ్య బోధన చేసిన ఆయన తెలుగు సాహిత్యంపై కూడా అభిమానం పెంచుకొని దాదాపు ముప్పై శతకాలు ,ఇతర గ్రంథాలను వెలువరించారని చెప్పారు. అనేక స్వచ్ఛంద సాహిత్య సంస్థలతో పాటు హైదరాబాద్ తెలుగు విశ్వ విద్యాలయం వారు గత సంవత్సరం విశిష్ట పురస్కారాన్ని అందజేశారని తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో సాహితీవేత్తలు కందూరు నారాయణ రెడ్డి బైరోజు చంద్ర శేఖర్ డా.బి.శ్యాం సుందర్,బండారు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు సురేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## జిలుగు విత్తనాల పంపిణీ..

**టీ మీడియా, మే 19, మాక్లూర్:**
ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలో మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బర్రోళ్ళ అశోక్ రైతులకు జిలుగు విత్తనాలను సోమవారం అందజేశారు. జిలుగు విత్తనాలకు రైతులు పట్టదర్ పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని రావాలని, 30 కిలోల ఒక్కో బస్త రూ. 2137 చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి రాంబాబు, ఏ ఈ ఓ ఉమాదేవి, సొసైటీ సంఘ డైరెక్టర్లు పులమంతి గంగారం, మచ్చర్ల చిన్నయ్య, మచ్చర్ల రమేష్, కార్యదర్శి బి ప్రవీణ్, గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు

- **మంటల్లో 66 మంది మృతి**

**టి మీడియా, మే 19, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ నగరంలో అగ్ని ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. సగటున రోజుకు 3 నుంచి 5 అగ్ని ప్రమాద ఘటనలు వెలుగు చూస్తున్నాయి. గత నాలుగేళ్లలో ఏకంగా 66 మంది అగ్నికి ఆహుతయ్యారు. మరణాల సంఖ్య చూస్తే ఆదివారం(మే 18) పాతబస్తీ గుల్జార్‌హౌజ్‌లో జరిగిన ప్రమాదం చాలా పెద్దది. దీనిలో 17 ప్రాణాలు కోల్పోయారు. 2022, 2023 సంవత్సరాల్లోనూ భారీ అగ్ని ప్రమాదాలు జరిగాయి.ముఖ్యంగా వ్యాపార, నివాస సముదాయాలు కలిసి ఉన్న భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ, అగ్నిమాపకశాఖ, ఈవీడీఎం, హైడ్రా, పోలీసులు నిర్లక్ష్యం వీడట్లేదు. నగరంలోని ప్రముఖ వ్యాపార కేంద్రాలలో వరుసగా ప్రమాదాలు జరుగుతుండటంతో ఆయా ప్రాంతాల్లో తగినట్టుగా నివారణ చర్యలు తీసుకోవట్లేదనే విమర్శలొస్తున్నాయి.

1 మార్చి 2025 : పుప్పాలగూడ ప్రాంతంలోని ఓ అపార్టుమెంటులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృత్యువాతపడ్డారు. షార్ట్ సర్క్యూట్‌తో



మంటలు చెలరేగగా క్రమంగా పెద్దగా మారాయి. భవనంలో ఉన్న మిగిలిన వారు మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ప్రాణాలను కాపాడుకున్నారు.

13.11.2023 : నాంపల్లిలోని బజార్‌ఘాట్‌లో జరిగిన ఫైర్ యాక్సిడెంట్?లో 9 మంది మరణించారు. అపార్టుమెంటు సెల్లార్‌లో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. సెల్లార్‌లో కెమికల్ డబ్బాలు నిల్వ ఉంచడంతో మంటల తీవ్రత పెరిగి ప్రాణాలను బలిగొంది.

17.04.2023 : మేడ్చల్ జిల్లాలోని కుషాయిగూడ సాయినగర్ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో దంపతులు సహా తమ ఐదేళ్ల చిన్నారి మంటలకు ఆహుతయ్యారు. నివాస సముదాయాల మధ్య టింబర్ డిపో ఏర్పాటు చేయడం, ప్రమాదం జరిగితే మంటల్ని నిలువరించేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఇందుకు ప్రధాన కారణం.

10.03.2023 : సికింద్రాబాద్‌లో ప్రముఖమైన స్వప్నలోక్ కాంప్లెక్సు ఐదో అంతస్తులో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించింది. దీనివల్ల ఊపిరాడక ఆరుగురు చిరుద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. అత్యవసర పరిస్థితుల్లో బయటపడేందుకు ఉండే బయటి వైపు మెట్ల మార్గాన్ని అన్నీ రకాల వ్యర్థాలతో నింపేయడం, గడువు ముగిసిన అగ్నిమాపక పరికరాలు తదితర కారణాలతో ఆరుగురు చనిపోయారు.

19.01.2023 : సికింద్రాబాద్ డెక్కన్ స్పోర్ట్స్ మాల్‌లో జరిగిన ఫైర్? యాక్సిడెంట్?లో ముగ్గురు మంటల్లోనే సజీవ దహనమయ్యారు. మృతదేహాల ఆనవాళ్లను గుర్తించడానికి రోజుల తరబడి అన్వేషించాల్సి వచ్చిన దుర్ఘటన అది. మంటలు నిరంతరం ఏకతాటిగా కొనసాగడంతో భవనం బలహీనంగా మారింది. తర్వాత దానిన జీహెచ్?ఎంసీ సిబ్బంది దాన్ని కూల్చేశారు.

23.03.2022 : సికింద్రాబాద్ పరిధిలోని బోయిగూడలో తుక్కు గోదాంలో జరిగిన అగ్నిప్రమాదంలో 11 మంది మరణించారు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు మొదలవ్వడం, కనీస అగ్నిమాపక పరికరాలు లేకపోవడం, తప్పించుకోవడానికి ఎటువంటి చిన్న అవకాశం లేక దుర్మరణం పాలయ్యారు.

---

## తీర ప్రాంత నిఘా, రక్షణపై దృష్టి పెట్టండి

- **సీఎస్, డీజీపీకి పవన్ కల్యాణ్ లేఖ**

**టి మీడియా, మే 19,అమరావతి:**



జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విజయనగరంలో ఓ యువకుడు పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని గుర్తించి పోలీసులు అరెస్టు చేసిన విషయం లేఖలో ప్రస్తావించారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల కదలికలపైనా అధికారులు అప్రమత్తమై, ఎక్కడైనా ఉగ్ర జాడలు కనిపిస్తే కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్రంలో సుదీర్ఘమైన సముద్ర తీరం ఉందన్న పవన్ తీర ప్రాంత నిఘా, రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరమని తెలిపారు. పహల్గాం ఉగ్ర దాడులు, తదనంతర పరిణామాలతో దేశ అంతర్గత భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకునే విషయంలో ఎక్కడా ఉదాసీనత వద్దని సూచించారు. ఉత్తరాంధ్ర, గోదావరి, మన్యం జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఏవైనా ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై పూర్తి స్థాయి అప్రమత్తత అవసరమని స్లీపర్ సెల్స్, తీవ్రవాద సానుభూతిపరుల ఉనికిని గుర్తించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు.రోహింగ్యాల ఉనికిపై సమగ్ర దర్యాప్తు: అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని తెలిపారు. గుంటూరుతోపాటు మరికొన్ని జిల్లాల్లో రోహింగ్యాల ఉనికిపై సమగ్ర దర్యాప్తు జరపాలని వీరిలో కొందరికి రేషన్, ఆధార్, ఓటర్ కార్డులు ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. అనుమానితుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ వంటి పత్రాలు ప్రభుత్వ శాఖల నుంచి ఎలా పొందారు, వారికి ఆశ్రయం ఎవరు ఇచ్చారు, వారికి సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించి లోతైన విచారణ చేపట్టాలన్నారు.గతంలో గుంటూరుతో పాటు రాయలసీమ ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్న విషయం ప్రస్తావించారు. దేశ భద్రత, రక్షణ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్రానికి సహకరించాలన్నారు. కాకినాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అంశంపై గతేడాది నవంబర్ నెలలో పరిశీలనకు వెళ్లిన సందర్భంలోనూ దేశ అంతర్గత భద్రతను ప్రస్తావించిన విషయం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు.


## మంత్రిని చాకిరేవు పెట్టి ఉతికారేసిన సుప్రీంకోర్టు

(మొదటిపేజీ తరువాయి...)

సుప్రీం కోర్టు.. ప్రజా ప్రతినిధిగా, ప్రతి పదాన్ని తెలివిగా ఉపయోగించాలని మంత్రికి సుప్రీం కోర్టు చెప్పింది. మేము మీ వీడియోలను చూశాముబీ మీరు అసభ్యకరమైన భాషను ఉపయోగించే అంచున ఉన్నారు" అని విచారణ సందర్భంగా ఇవాళ ధర్మాసనం వ్యాఖ్యానించింది.అంతేకాదు, ఈ ఎపిసోడ్‌ను దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్నీ ఏర్పాటు చేయాలని కోర్టు మధ్యప్రదేశ్ రాష్ట్ర పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ని ఆదేశించిన బెంచ్, మే 20 మంగళవారం నాటికి %ూఋ%ని ఏర్పాటు చేయాలంది. ఈ టీంలో మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన ఒక మహిళా అధికారితో సహా ముగ్గురు సీనియర్ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారులు కలిగి ఉండాలని ఆదేశించింది.అక్కడితో ఆగని అత్యున్నత కోర్టు.. ముగ్గురు అధికారులు "రాష్ట్రం వెలుపల నుండి ఉండాలి".. కనీసం ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ర్యాంక్ ఉన్న అధికారి నేతృత్వంలో ఉండాలని కూడా కోర్టు నిర్దేశించింది. మిగిలిన ఇద్దరు సభ్యులు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదా కంటే తక్కువ ఉండకూడదని కూడా కోర్టు స్పష్టం చేసింది.ఇలా ఉండగా, కల్నల్ ఖురేషిపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన బీజేపీకి చెందిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షా ప్రసంగ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో ఈ కేసు సుప్రీం కోర్టు చెంతకు చేరింది. ఆపరేషన్ సిందూర్ సైనిక అంశాల గురించి మీడియాకు వివరించిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ ఖురేషి ఇద్దరు అధికారులలో ఒకరు.

## లేబర్ కార్డు ఉన్నవారికి ఉచిత వైద్య పరీక్షలు

**టీ మీడియా, మే 19,%-%భువనగిరి :**




యదాద్రి భువనగిరి జిల్లా కార్మిక శాఖ , జిల్లా కోర్టు వారి ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు మంగళవారం రోజున నిర్వహించనున్నట్లు జిల్లా కార్మిక శాఖ అధికారి, సిఎస్ సి హెల్త్ కేర్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 10,000/(పదివేలరూపాయల) వరకు ఖర్చు అయ్యే 50రకాల టెస్ట్ లకు పైగా జరిపే ఈ వైద్య పరీక్షలనులేబర్ కార్డు కలిగిన వారికి ఉచితంగా అందించనున్నట్లు లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈనెల 20వ తేదీన మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. లేబర్ కార్డు ఉన్నవారు ఆధార్ కార్డుతో తీసుకొని రావాలని కోరారు. పూర్తి వివరాలకు యాదాద్రి జిల్లా కార్మిక శాఖ అధికారి, సిఎస్ సి హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ టి సుభాష్ చంద్రబోస్ 98484 84067, డివిజనల్ మేనేజర్ సుమన్ ను సంప్రదించాలని కోరారు.

## గోల్డెన్ టెంపుల్‌పై అటాక్‌కు పాక్ ప్లాన్

(మొదటిపేజీ తరువాయి...)

దాడులు చేసిందని వివరించారు. తొమ్మిది స్థావరాలలో, ఏడింటిని భారత సైన్యం ప్రత్యేకంగా నాశనం చేసిందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు సంపూర్ణ ఖచ్చితత్వంతో అనేక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాద సంస్థల ప్రధాన కార్యాలయాలు ఉన్న మురిద్కే, బహవల్పూర్ వంటి ప్రాంతాలపై దాడి చేశాయని అన్నారు. భారత సైన్యం పాకిస్థాన్ సైనిక, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోలేదని వెల్లడించారు.ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదు కొనసాగుతోంది. పాక్ కవ్వింపులకు పాల్పడితే గట్టి ప్రతిస్పందన తప్పదు. పాక్ సైన్యం లోపాలు, ఎదుర్కొన్న ఒత్తిడి గురించి తెలుసు. పాక్ సైన్యం ఏవైనా దాడులకు యత్నిస్తే వినాశకరమైన ప్రతిస్పందనను ఇస్తాం. అవసరమైతే పాకిస్థాన్?ను పూర్తిగా నాశనం చేస్తాం." అని కార్తిక్ తెలిపారు.

### సైనికులపై స్థానికులు ప్రశంసలు

మరోవైపు, పాకిస్థాన్ దాడుల నుంచి తమ ప్రాణాలు కాపాడినందుకు అమృత్ సర్ ప్రజలు ఇండియన్ ఆర్మీకి కృతజ్ఞతలు తెలిపారు. భారత సాయుధ దళాలతో భుజం భుజం కలిపి నిలబడతామని పేర్కొన్నారు. గోల్డెన్ టెంపుల్ సహా సరిహద్దు ప్రాంతాలలోని మతపరమైన ప్రదేశాలను రక్షించడానికి సైన్యం అన్ని ప్రయత్నాలను చేసిందని కొనియాడారు. సాయుధ దళాలకు ప్రజలు తమ సామర్థ్యాల మేరకు సహాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానికుడు ఒకరు తెలిపారు. ఇండియన్ ఆర్మీ స్వర్ణ దేవాలయం, నగరంలోని కొన్ని ప్రాంతాలను రక్షించిందని అన్నారు.

### ఆకస్మిక తనిఖీలు: సీఎం చంద్రబాబు

చూపాలని సీఎం ఆదేశించారు. ఆర్టీసీ సేవల విషయంలో ప్రయాణికుల నుంచి ఆశించిన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని ఈ విషయంలో అధికారులు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సీఎం ఆదేశించారు.బస్టాండ్‌లలో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ విషయంలో ప్రయాణికుల నుంచి అసంతృప్తి వస్తోందని దీన్ని సరిచేసుకోవాలని తెలిపారు. పంచాయతీ సేవల విషయంలో ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారని వివరించారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడి చెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి కంపోస్ట్ తయారీ చేపడతామన్నారు.

### మన మిత్ర ద్వారా వాట్సప్ సేవలు

ప్రభుత్వ సేవల విషయంలో డేటా అనలిటిక్స్ కీలకమని సీఎం చెప్పారు. డేటా ఆధారంగా ఆయా ప్రభుత్వ శాఖల పనితీరును క్షేత్రస్థాయి నుంచి పరిశీలించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను సమర్థవంతంగా విశ్లేషిస్తే ప్రభుత్వ సేవల్లో అనూహ్య మార్పులు తేవచ్చన్నారు. మరోవైపు వాట్సప్ గవర్నెన్సు ద్వారా 325 సేవలు అందుతున్నాయని జూన్ 12 నాటికి 500 సేవలు అందించాలని సీఎం సూచించారు. మన మిత్ర ద్వారా వాట్సప్ సేవలు అందుబాటులోకి వచ్చాక ఇప్పటి వరకూ 45 లక్షల మంది సేవల్ని వినియోగించుకున్నట్టు తెలిపారు. ఓర్వకల్లులోని ఇండస్ట్రియల్ నోడ్‌లో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ టెండర్ల ప్రక్రియ జూన్ 12 తేదీకి పూర్తి కానుందని అధికారులు సీఎంకు వివరించారు.

## అణు ఇంధన చట్టానికి సవరణలు

(మొదటిపేజీ తరువాయి...)

దీన్ని సంక్షిప్తంగా 'ఇన్ స్పేస్' (%×చీూౡూజవ%) అని పిలుస్తారు. దీన్ని 2020 సంవత్సరంలో ప్రారంభించారు. ఈ సంస్థ ఏర్పాటైనప్పటి నుంచి భారత్‌లోని అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలకు ప్రోత్సాహం లభిస్తోంది. అచ్చం ఇదే తరహాలో అణు విద్యుత్ రంగ నియంత్రణ సంస్థ కూడా ఉండాలని కేంద్రం భావిస్తోంది. అందుకు అవసరమైన సంస్కరణలన్నీ చేయాలని ప్రభుత్వం అనుకుంటోంది.

### మార్పులు జరుగుతాయి

"రాబోయే రోజుల్లో అణు విద్యుత్ రంగంలో ప్రైవేటు సంస్థలను మనం ప్రోత్సహించబోతున్నాం. అందుకు అనుగుణంగా అణు ఇంధన రంగ నియంత్రణ వ్యవస్థల్లో మార్పులు జరుగుతాయి. భారత్‌లో పెరుగుతున్న ఇంధన అవసరాలకు అనుగుణంగా అణు విద్యుత్ ఉత్పత్తిని పెంచుతాం" అని ఇటీవలే కేంద్ర అణు ఇంధన విభాగం అధికార వర్గాలు వెల్లడించాయి.

### ఆ ఒప్పందంతో భారత్‌కు వెసులుబాటు

భారత్‌లో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు విదేశీ అణు విద్యుత్ సంస్థలు కూడా ఆసక్తితో ఉన్నాయి. 2008లో జరిగిన భారత్ – అమెరికా పౌర అణు ఇంధన ఒప్పందం అమల్లో భాగంగా మరిన్ని అణు ఇంధన ప్లాంట్లను ఏర్పాటు చేసుకునే వెసులుబాటును భారత్ పొందింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్, సావరీన్ గ్యారంటీల ద్వారా దేశంలో అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించాలని భారత పార్లమెంటరీ కమిటీ ఒకటి గతంలో సిఫార్సు చేసింది. అణు ఇంధన చట్టం, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌లలో సవరణలు చేయాలని కూడా ఈ కమిటీయే సూచించింది.

### ప్రైవేటుపై భారీ అంచనాలు

క్యాప్టివ్ అణు విద్యుత్ అవసరాల కోసం 220 మెగావాట్ల సామర్థ్యం కలిగిన స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లను ఏర్పాటు చేయాలని భారత సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం భారతీయ కంపెనీల నుంచి ఇటీవలే న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బిడ్లను ఆహ్వానించింది. 2047 నాటికి భారత్ 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలిగేలా ప్లాంట్లను ఏర్పాటు చేసే సామర్థ్యం ప్రైవేటు కంపెనీలకు ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఇందులో 50 శాతం లక్ష్యాన్ని ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు సంయుక్తంగా పీపీపీ పద్ధతిలో సాధించగలవని ఆశిస్తున్నారు.